మహామేధావి ఐన్‌స్టయిన్

శ్రీ కొడుమూరి గంటి కుటుంబరావు

ఒకే వేగంతో ఈదగలవాళ్ళు ఇద్దరున్నారనుకుందాం. అందులో ఒకడు నదికి ఒక మైలు ఎగువకి, తిరవాతి నది వాలున వెళ్ళుకు ఈదుకుంటూ వచ్చాడు. రెండోవాడు నదికి అడ్డంగా ఒక మైలు ఈదుకుంటూ వచ్చాడు. ఈ ఇద్దరూ ఈతగాళ్ళూ ఒకేవేగంతో ఈదినప్పుడు ఒకే సమయంలో తీరాలు చేరితే, రెండోవాడు మొదటివాడు కన్నా ముందుగా గమ్యస్థానం చేరుకుంటాడని మనం చెప్పవచ్చు. ఎందుకంటే నదియొక్క ప్రవాహం మొదటి ఈతగాడికి మొదట ప్రతికూలంగా ఉంటే, తిరుగు ప్రయాణంలో అనుకూలపడుతుంది; రెండోవాడికి రెండుసార్లూ అంతో ఇంతో ప్రతికూలంగానే ఉంటుంది. ఈ ఈతగాళ్ళిద్దరూ గమ్యస్థానాన్ని చేరుకోవటంలో తేడానూ, కలిగిన్లి చెప్పులూలాంటి, కలకికి లేని నీటిలో ఇదేవేగాన్ని పట్టి నదియొక్క వేగం తెలుసుకోవచ్చు.

ఈతగాడికి మనలు సూర్యకిరణాలనూ, నదికి మనం భూమినీ తీసుకుందాం. భూమి ఆ కాలంలో (సూర్యుడిచుట్టూ) అతి వేగంగా పోతున్నది. ఆ దిశలో భూమిమీద ఒక కిరణాన్ని నూటిగానూ, మరొక కిరణాన్ని అడ్డంగానూ ఒకేకాలంలో పంపి అద్దాల సహాయంతో రెండుల దేరిన చోటుకి తెప్పించిట్లయితే ఈ రెండూ కొంచెం తేడాతో తిరిగి రావాలి. ఈ తేడామీద భూమి యొక్క వేగాన్ని గుణించవచ్చు. ఈ ప్రయోగంకోసం అవసరమైన ఏర్పాట్లను డాక్టర్ ఆల్బర్ట్ మైకేల్సన్, డాక్టర్ ఎడ్వర్డ్ మోర్లే అనే సుప్రసిద్ధ అమెరికన్ శాస్త్రజ్ఞులు సిద్ధంచేశారు. రెండు కిరణాల రాకలో వుండే తేడా ఎంత సూక్ష్మమైనదైనప్పటికీ దానిని పసికట్టటానికి తగు యేర్పాట్లు చేశారు. 1887 లో ప్రయోగం జరిగింది. కాని రెండు కిరణాలూ, ఒకేసారి వచ్చాయి! నూటిగా వెళ్ళిన కిరణం గమ్యస్థానం చేరే సమయానికి అడ్డంగా వెళ్ళిన కిరణం కూడా చేరుతున్నది!

ఈ ప్రయోగం విఫలం కావటం శాస్త్రజ్ఞులకే అవమానమైంది. చివరకు లారెంట్జ్, ఫిట్జిరాల్డ్ అనే శాస్త్రవేత్తలు ఒక విచిత్రమైన సిద్ధాంతం చేశారు.

"పదార్థానికి నియమిత ప్రమాణమంటూలేదు. వేగంగా కదలే పదార్థం అది కదిలే దిక్కుగా సంకోచం పొందుతుంది."

పదార్థం తాలూకు పరమాణువులలో ఉండే ఎలెక్ట్రాన్లు తాలూకు విద్యుదయస్కాంత క్షేత్రం లో వేగం తెచ్చే మార్పుల గురించి, ఆ మార్పుల కారణంగానే పదార్థం సంకోచం పొందుతుందని లారెంట్జ్ చూపాడు. ఎలెక్ట్రాన్ వేగంతో పాటు దాని రూపు హెచ్చినట్టు కనపడుతుందని ప్రయోగం ద్వారా రుజువయింది ఈ ప్రయోగం లారెంట్జ్ సిద్ధాంతానికి బలం ఇచ్చింది.

లారెంట్జ్ - ఫిట్జిరాల్డ్ సిద్ధాంతం పదార్థ గురించీ, విశ్వంగురించీ శాస్త్రజ్ఞులకుగల భావాలను బాగా కుదిపింది. అయితే భావాలను పూర్తిగా తారుమారు చేసినవాడు మహామేధావి ప్రొఫెసరు ఆల్బర్ట్ ఐన్‌స్టయిన్.

ఐన్‌స్టయిన్ 1879 లో జర్మనీలో ఉల్మ్ అనే గ్రామంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు జర్మను యూదులు. ఆయన స్థానిక విద్యమ్యూనిక్ నగరంలో సాగింది. తరువాతి ఆయన స్విట్జర్లాండు వెళ్ళి అక్కడ జూరిక్ నగరంలోని పాలిటెక్నిక్ స్కూలు లో 1896 నుంచి 1900 దాకా గణితశాస్త్రమూ, పదార్థ విద్యాశాస్త్రమూ (ఫిజిక్స్) అభ్యసించాడు. తరువాత ఆయన స్విట్జర్లాండ్ పౌరసత్వం సంపాదించుకున్నాడు బెర్న్ (స్విట్జర్లాండ్) నగరంలోని పేటెంట్ ఆఫీసులో టెక్నికల్ నిపుణులకు ఉద్యోగం ఖాళీ అయితే 1902 లో ఐన్‌స్టయిన్ ఆ ఉద్యోగం సంపాదించి 1909 దాకా అందులోనే పనిచేశాడు. ఈ ఉద్యోగంలో ఉంటూనే ఆయన జూరిక్ విశ్వవిద్యాలయానికి డాక్టరేట్ సంపాదించుకుని, అనేక పరిశోధక పత్రాలు ప్రచురించాడు. వీటి మూలంగానే ఆయనకు జనప్రఖ్యాతి లభించింది.

ఐన్‌స్టయిన్ ప్రతిపాదించిన సిద్ధాంతాలన్నిటిలో కి ప్రపంచప్రజలు అమితంగా ఆకర్షించింది "సాపేక్ష" సిద్ధాంతం. దీన్ని పూర్తిగా అర్థం చేసుకోగలిగినవారు ప్రపంచంలో 12 మంది మాత్రమే వుండవచ్చు అని చెబుతారు. ఈ సిద్ధాంతం గురించి స్థూలంగా మనం ముందు తెలుసుకుందాం.

ఐన్‌స్టయిన్ లేక "సాపేక్ష" సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ మొట్టమొదట పత్రాన్ని 1905 లో ప్రచురించాడు. అయితే ఐన్‌స్టయిన్ ఖ్యాతి యావత్తూ "సాపేక్ష" సిద్ధాంతం మూలంగానే వచ్చిందనుకోరాదు. ఆయన ఆ సిద్ధాంతం జోలి ఎత్తకోకపోయినప్పటికీ ఆయన పేరు మహా మేధావులైన శాస్త్రపరిశోధకుల జాబితాలో నే ఉండేదే నని కోవటానికి ఏమాత్రమూ సందేహం అవసరం లేదు. కాంతిప్రసారం విషయంలో ఆయన "క్వాంటమ్" సిద్ధాంతాన్ని బలపరిచాడు. పదార్థాన్ని నేరుగా మార్చవచ్చునని నిరూపిస్తూ మరొక పత్రం ప్రచురించాడు. 1909 కల్లా ఐన్‌స్టయిన్ ఖ్యాతి దశదిశలా వ్యాపించింది. ఇదివరకే జూరిక్ విశ్వవిద్యాలయమువారు అయనను ఒక ప్రత్యేక అధ్యాపకుడుగా నియమించారు. 1911 లో ప్రాగ్ (చెకోస్లావేకియా) నుంచి ఆయనకు పిలుపువచ్చింది. అక్కడ ఆయన ఒక ఏడాదిపాటు ఫిజిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేసి, తిరవాతి జూరిక్ తిరిగివచ్చి, తాను చదువుతున్న పాలిటెక్నిక్ స్కూలులోనే ఫిజిక్స్ ప్రొఫెసరుగా చేరాడు.

1913 నాటికి ఐన్‌స్టయిన్ ప్రపంచ శాస్త్రజ్ఞ వర్గంలో అగ్రగణ్యుడు అనే పేరుపొందాడు. అందుచేత బెర్లిన్ (జర్మనీ)లో ఆయనకోసం ఒక ప్రత్యేక పదవి సృష్టించి, కైయిజర్ విల్హెల్మ్ ఇన్‌స్టిట్యూట్‌కు డైరెక్టరుగా వేశారు. దీనితోబాటు ఆయనకు ప్రష్యన్ శాస్త్రీయ పరిషత్తులో సభ్యుడుగా చేసి మంచి రాబడి కలిగించి, ఆయన తన కాలం యావత్తూ శాస్త్ర పరిశోధనలో గడిపేటందుకు తగిన వీలు కలిగించారు.

ఆయన 1915 లో బెర్లిన్‌లోవుండి రెండవ సాపేక్ష సిద్ధాంతం ప్రచురించాడు. దీనికి ఆయన "పరిస్థితి సాపేక్ష సిద్ధాంతం" అని పేరు పెట్టాడు. ఈ సిద్ధాంతంతోనే ఐన్‌స్టయిన్ పేరు పండితులోకంలోనే గాక సామాన్య లోకంలోకి కూడా సాగింది. ఈ సిద్ధాంతాన్ని విప్లవకరమైనదిగా ఆయన, ఎవరూ ఊహించలేని, నమ్మలేని, గమనించని విషయం చెప్పాడు: దూరపు నక్షత్రాలనుండి వచ్చే కిరణాలు సూర్యమండలం సమీపంగా వచ్చేటప్పుడు వంగుతాయన్నాడు. ఇది సులభంగా రుజువయే విషయం కాదు. ఎందుచేతనంటే సూర్యుడి దరిదాపులో నక్షత్రం కనిపించటం జరగదు. కాని, సూర్యగ్రహణ సమయంలో జరుగుతుంది. కాని 1915 నాటికి మొదటి ప్రపంచయుద్ధం సాగుతోంది. ఐన్‌స్టయిన్ చెప్పినదానిలో నిజమెంతో కాదో చూడటానికి శాస్త్రజ్ఞులకు 1919 దాకా యుద్ధం ముగిసినదాకా పడలేదు. 1919 మే 29 న సూర్యగ్రహణం సంభవించింది. సూర్యగ్రహణం తాలూకు ఫోటోలు తీసుకురావటానికి బ్రిటన్ నుండి రెండుబృందాలు, ఒకటి బ్రెజిల్‌కూ, రెండవది ఆఫ్రికా పశ్చిమతీరానికీ వెళ్ళాయి. వాటిలో ఎడింటన్, క్రాంక్లిన్, డేవిడ్సన్, కాటింగ్‌హామ్‌లాటి ప్రసిద్ధ ఖగోళ శాస్త్రజ్ఞులున్నారు. గ్రహణం పట్టిన సూర్యుడి సామీప్యంలో గల నక్షత్రాలను ఫోటోగ్రాఫ్ చేశారు. అవే నక్షత్రాలను రాత్రివేళ తీసిన ఫోటోలతో పోలిస్తే ఆ నక్షత్రాల స్థానాలు మారిఉన్నాయి. ఐన్‌స్టయిన్ చెప్పినది అక్షరాలా రుజువయింది! సూర్యుడి సమీపంగా వచ్చే నక్షత్ర కిరణాలు వంగాయి! ఈ విషయమే 1922 లో సూర్యగ్రహణ మప్పుడు మరింత బాగా రుజువుచేయబడింది.

ఐన్‌స్టయిన్‌కు ఎన్నో గౌరవాలు, ఎన్నో పతకాలు, గౌరవబిరుదాలు! 1921 లో ఆయనకు నోబెల్ బహుమానం లభించింది. 1925 లో (బ్రిటిష్) రాయల్ సొసైటీవారు కాప్లీ మెడల్ ఇచ్చారు. 1926 లో రాయల్ ఆస్ట్రోనామికల్ సొసైటీవారు బంగారు పతకం ఇచ్చారు. జినీవా, మాంచెస్టర్, బ్రిక్స్‌టన్ వగైరా విశ్వవిద్యాలయాలు ఎన్నో గౌరవపట్టాలిచ్చాయి.

1929 లో ఐన్‌స్టయిన్ "యూనివర్సల్ ఫీల్డ్ థియరీ" అనేది ప్రచురించాడు. గురుత్వాకర్షణకు చెందిన గణిత సూత్రాలూ, విద్యుదయస్కాంత గణిత సూత్రాలుకూడా ఈ థియరీనుంచి సాధించటానికి అవకాశం ఉండాలని ఐన్‌స్టయిన్ ఆశయం. ఈ సిద్ధాంతం పత్రికలలో ప్రచురణకాగానే మామూలుజనం వీధులలో ఎగబడి కొనేశారు. వారికి అందులో ఒక్కముక్కకూడా అర్థమయే అవకాశంలేదు. అయినా అదివాని బాధించలేదు. ఒక న్యూయార్క్ పత్రిక ఈ సిద్ధాంతం కాపీని రేడియో టెలిఫోటోద్వారా తెప్పించి మొదటి పేజీలో అచ్చువేసింది.

ఇంతలో జర్మనీలో సామ్రాజ్యవాదం వెర్రితలలువేసి ఫాసిజం రూపంలో విజృంభించింది. ప్రజలకూ సంస్కృతికీ శత్రువులైనవారు ప్రపంచాధిపత్యంకోసం పడగలెత్తారు. జర్మనీలో యూదులవేట ఆరంభమైంది. 1936 లో అమెరికాలోని ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం ఐన్‌స్టయిన్‌కు ఆశ్రయం యివ్వటమేగాక ఆయనకు పనిచేసుకునే టందుకు పూర్తి సౌకర్యాలూ, స్వాతంత్ర్యమూ ఇచ్చింది. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ, నాజీలూ అంతమైనప్పటికీవారి తాలూకు పిశాచాలు అమెరికామీద వాలాయి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసీ ముగియకుండానే అమెరికావారు తలపెట్టిన మూడవ ప్రపంచ యుద్ధం గురించి ఐన్‌స్టయిన్ తన అసమ్మతిని తీవ్రంగా వ్యక్తంచేశాడు. అణ్వస్త్రాల ప్రయోగాన్ని, ప్రత్యేకించి హైడ్రోజెన్ బాంబులవల్ల నష్టంగురించి, ఆయన ఎలుగెత్తి చెప్పాడు. ప్రపంచశాంతిఉద్యమాన్ని ఆయన గట్టిగాబలపరిచాడు. అమెరికాలోని యుద్ధోన్మాదులు ఆయన నొంతు ప్రపంచానికి వినిపించకుండా చేయలేకపోయారు. ఈయన ఏడాది క్రితం అమెరికాలో మరణించాడు.

(ఇంకా వుంది)

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కార్మిక విధానాలు

ప్రణాళికాసంఘ సూచనల సమీక్ష

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కార్మిక విధానాన్ని సూక్ష్మ పరిశీలించడానికి ప్లానింగ్ కమిషన్ వారి శాఖ ఫిబ్రవరి 20,21 తేదీలలో సమావేశం కాబోతుంది. పారిశ్రామిక సంబంధాలు, వేతనాలు, ఉత్పత్తిశక్తి, టేమన్ లైజేషన్ మొదలగువాటిపై నివేదికలు తయారుచేయడానికి మూడు ఉపసంఘాలు నియమించబడ్డాయి. ఆ నివేదికలు పైసమావేశంలో చర్చించబడతాయి.

ఈ మూడు సంఘాల అభిప్రాయాలు పత్రికలలో ప్రకటించబడ్డాయి. వాటినిపరిశీలిస్తే ప్రభుత్వం అనుసరించదలచిన కార్మిక విధానం అర్థం అవుతుంది.

పారిశ్రామిక సంబంధాల విషయంలో నేడున్న కార్మిక శాసనాలు సవరించాలనీ, కార్మికసంఘాల కార్యవర్గాలనుండి కార్మికేతరులను తొలగించాలనీ, కార్మికసంఘాల కార్యకర్తలకు రక్షణలు కలిగించాలనీ, 35 వంతు కార్మికులున్న సంఘాలే గుర్తించబడాలనీ, పరిశ్రమలవారీ అగ్రిమెంట్లు కార్మికసంఘాలు యజమానులు వారి సంఘాలతో చేసుకోవచ్చనీ, నిర్బంధ మధ్యవర్తిత్వం తొలగించడానికి ఇంకా సమయం రాలేదనీ, అవార్డులు అనులుకు శాశ్వత యంత్రాంగం వుండాలనీ, పార్లమెంటులోవున్న పారిశ్రామిక వివాదాల చట్టసవరణ బిల్లు యీదృష్ట్యా సవరించాలనీ, ఉత్పత్తి, కార్మిక సంక్షేమాల విషయంలో సంబంధం పెట్టుకొని పని చేయడానికి నిర్వహణ సంఘాలు ఏర్పరచవచ్చనీ ఉపసంఘం అభిప్రాయపడింది. అయితే యీ విషయాలపై అంతిమ బాధ్యత యజమానులదే నన్నారు.

పారిశ్రామిక సంబంధాల విషయంలోనేడున్న పారిశ్రామికవివాదాల చట్టం, పార్లమెంటులో ప్రవేశపెట్టిన సవరణ బిల్లులు కార్మికులకు రక్షణ కల్గించడంలేదు. కార్మికులు కోరుతున్నది 1953 లో సైనిటాల్ లోఅప్పటి కేంద్ర కార్మిక మంత్రి వి. వి. గిరి గారు వివిధ కేంద్ర కార్మిక సంస్థల ప్రతినిధులతో జరిపిన సభలో చర్చల నాధారం చేసుకొని కొత్త పారిశ్రామిక సంబంధాలచట్టం రావాలనీ, అట్టి చట్టం కంద్రగోళంగా లిటిగేషన్‌తో కూడుకున్నది కాకుండా వివరాలను స్పష్టంగా చెప్పేదిగా వుండాలనీ, అన్ని తరగతుల (ప్రభుత్వ ఉద్యోగులతో సహా) పని వారికి యిది వర్తించాలనీ కార్మికులు కోరుతున్నారు. ఆ చట్టంలో నిర్బంధ మధ్యవర్తిత్వం ఉండరాదనీ కార్మికసంఘాలను గుర్తించడం, కార్మికుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులమధ్య చర్చల ద్వారా వివాదాల పరిష్కారానికి ఎక్కువ ప్రాముఖ్యత యివ్వాలనీ, అట్టిచర్యలు విఫలమైనపుడు సమ్మెచేసే హక్కు లేక కోర్టుకుపోయేహక్కు కార్మికుల కుండాలనీ కార్మికులు కోరుతున్నారు.

కార్మికసంఘాల నిర్వహణ

కాని నేడు ప్రణాళికా సంఘంచే నియమించబడ్డ ఉపసంఘం, పారిశ్రామిక సంబంధాల చట్టాన్నే సవరించాలంటోంది గాని దానిని రద్దుచేసి పై పద్ధతులలో నూతనచట్టం తేవడానికి అంగీకరించడంలేదు పైగా నిర్బంధ మధ్యవర్తిత్వం కొనసాగాలంటోంది.

కార్యకర్తలకు రక్షణలు

కార్మిక సంఘాల కార్యకర్తలకు ప్రత్యేక రక్షణలు కల్పించాలనికూడా యీ ఉపసంఘం చెబుతోంది. ఇది కూడా కార్మికులకు క్షేమకరం కాదు. పైకి చక్కగా కనపడినా, కార్మిక వర్గంలో, సంఘాలలోకి ఎన్నుకోబడిన కార్యకర్తలకు ప్రత్యేక రక్షణలు కల్గించడంవల్ల, కార్మికులలో కొద్ది మందితోకూడిన నిరంకుశ పెత్తందారీ వర్గం ఒకటి బయలుదేరుతుంది. వారు యజమానులతో మంతనాలాడుతూ వారి స్వార్థంకోసం ప్రాకులాడుతూ మిగతా కార్మికులను నిర్లక్ష్యంచేసే వారికి హానికల్గించడానికి కూడా వెనుదీయరు. అందువల్ల కార్మికులకు కావలసిందేమంటే వారి హక్కులను సంరక్షించే స్టాండింగు ఆర్డర్లు (సర్వీస్ రూల్స్) ఇష్టానుసారంగ ఆర్డర్లు చిన్న పెద్ద ప్రభుత్వ విభాగాలు లేకుండా కార్మికులసంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి యజమాని కార్మిక ప్రతినిధులతో సంప్రతించి తయారుచేసి అమలు జరిపాలని శాసనం చేయాలి. అట్టి శాసనమే కార్మిక సంఘ కార్యకర్తలకు కూడా రక్షణ కల్పిస్తుంది.

ఒక పరిశ్రమ లేక ఫ్యాక్టరీలలో శాశ్వతంగా కార్మికులు సభ్యులుగావున్న సంఘాలనేగుర్తించాలనేఅభిప్రాయం కూడా ఈ ఉపసంఘం కల్గజేసింది. ప్రభుత్వం నేడు భారతదేశంలో గల జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను ప్రోత్సహిస్తూన్న ఈ దశలో ఈ కొలబద్దలు అవసరం. తాను బలపరుస్తున్న ఈ సంస్థనే ప్రోత్సాహపరచమని ప్రభుత్వం యజమానులకు కూడా ఆదేశిస్తోంది. ఇందులకు ప్రధానమంత్రి నెహ్రూ ఉపన్యాసమే తార్కాణం.

పోటీ సంఘాలు

నేడు యజమానులు, కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశంలో వివిధ పరిశ్రమలలోవున్న మిలిటెంటు కార్మిక సంఘాలను దెబ్బతీసే నిమిత్తం, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకత్వాన పోటీ సంఘాలు పెట్టిస్తున్నారు. పోటీ సంఘాలలో నిర్బంధంగా సభ్యత్వాన్ని చేర్పిస్తున్నారు. పర్కర్లనుండి చందాలు జీతాలనుండే పర్కర్ల కిష్టం లేకపోయినా మినహాయించి పోటీ సంఘాలకిస్తున్నారు. (తాతా కంపెనీ అగ్రిమెంటు). పుయ్యూరు కె. సి. పి. అండ్ కె. ఐ. సి. లో సీజనల్ కార్మికులను ప్రతి సంవత్సరం దరఖాస్తు పెట్టుకోమని అట్టి దరఖాస్తుఫారం 0-12-0 యిస్తేనేగాని యివ్వమనిచెప్పి యీ డబ్బు పోటీ సంఘానికి జమకడుతున్నారు. ఎంతో కాలంగా కార్మికుల హక్కులకొరకు పాటుపడుతున్న సంఘాలలో సభ్యులుగా చేరితే పనులనుండి తొలగిస్తూనుంటున్నారు. అలా కొన్నిచోట్ల చేశారు కూడా. తమ తాబేదారులతో నడిచే ఐ. యన్. టి. యు. సి. సంఘాలని గుర్తించి వాటితో నాడీ చేసుకుంటున్నామనీ, వాటి ద్వారా వస్తేనే కార్మికుల సమస్యల గురించి చర్చిస్తామని లేకపోతే లేదని కార్మికులను భయపెడుతున్నారు. తాతా కంపెనితో జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకుడు మైకేల్ జాన్ చేసుకున్న అగ్రిమెంటు యిందుకు నిదర్శనం. ఈ అగ్రిమెంటులో తన సంఘ అమోదంలేని యే చర్యలలో కార్మికులు పాల్గొన్నవారిపై శిక్షణ చర్య యజమానులు తీసుకోవచ్చని అంగీకరించాడు. ఈ నిరంకుశనాయకుని నాయకత్వాన్ని తొలగించుకొనడానికి బర్నపూర్ ఉక్కుఫ్యాక్టరీ కార్మికులు దీర్ఘకాల సమ్మె చేసి కాస్తవలకు కూడా గురికావలసి వచ్చింది. అయినా ప్రభుత్వం కార్మికుల కోర్కెలను తృణీకరించి జాన్‌ను వారి నెత్తిపై తిరిగి నాయకుడుగా రుద్దింది.

ఈమధ్య హైదరాబాద్ లో శక్కర్‌నగర్ కార్మికులు, చాలా కాలంగా కార్మిక శ్రేయస్సుకై కృషి చేస్తూ కేలసభ్యత్వంగల తమసంఘాన్ని విడిచిపెట్టి స్వల్పసంఖ్యాకులు సభ్యులుగావున్న కొత్తగా ఏర్పరచిన పోటీ సంఘాన్ని గుర్తించినందులకు నెల రోజులు సమ్మెచేశారు. ప్రభుత్వం కార్మికులకు కాల్చింది. 11 మంది కార్మికులు నేలకొరిగారు. అందువల్ల ప్రభుత్వం, యజమానులు కార్మికసంఘాల నిర్మాణంలో జోక్యం కల్గించుకుంటూ, పోటీ సంఘాలను ప్రోత్సహిస్తూ, పటిష్టమైన కార్మిక సంఘాల నణచివేయడానికి కార్మికులను కాల్చిచంపుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్బంధ చర్యలను దృష్టిలో పెట్టుకున్నపుడు, ట్రేడ్ యూనియన్‌లలో ప్రజాస్వామిక పద్ధతులు కాపాడుకోవాలంటే ఏ ఫ్యాక్టరీలో లేక పరిశ్రమలో ఎన్ని రిజిస్టరయిన కార్మిక సంఘాలుంటే అన్నింటిని గుర్తించడం వినా వేరొక మార్గంలేదు. అలా అన్నిసంఘాలను గుర్తించి కార్మికులు వారి యిష్టంవచ్చిన సంఘాలలో చేరడానికి పూర్తిస్వేచ్ఛ యివ్వాలి.

ఉత్పత్తి కార్మిక సంక్షేమాల విషయంలో ఉభయ ప్రతినిధులతో కూడిన నిర్వహణ సంఘాలుండాలంటూనేతమవిషయాలపైఅంతిమబాధ్యత యజమానుల చేతిలో పెడుతున్నారు. ఈ నిర్వహణసంఘాలలోనికి కార్మిక ప్రతినిధులు ఎన్నుకోబడాలనే విషయం స్పష్టపరచబడలేదు. పరిశ్రమవారీ అగ్రిమెంట్లూ, అవార్డులు అనులు జరిపించడానికి శాశ్వత యంత్రాంగం వుండాలనే విషయాలలో ఎవరికీ అభిప్రాయభేదం వుండదు.

ఇక వేతనాల ఉపసంఘం అభిప్రాయాలు పరిశీలిద్దాం. ఈఉపసంఘం చలనంలేని వేతనాలు పనికిరావనీ, వేతనాల సంఘ నియామకానికి సమయం రాలేదనీ, వేతనాల నిర్ణయంలో కొత్త దృక్పథం అనుసరించాలనీ, చిన్న పరిశ్రమలు మంచి వేతనాలు యివ్వగలవా అని ఆలోచిస్తూ కూర్చోరాదని అభిప్రాయపడ్డాయి. వేతనాలు నిర్ణయించేటపుడు లాగడ సరస వేతనాల సంఘం, లాభాల పంపకసంఘం నివేదికల అవార్డులు, అగ్రిమెంట్లు దృష్టిలో పెట్టుకోవాలన్నారు. బోనస్, లాభాల పంపక సమస్యకు పరిష్కారం కనిపెట్టాలన్నారు.

చలనంలేని వేతనాలు పనికిరావని చెప్పడం సరియైనదికాదు. 1939 నుండి సుమారు 16, 17 సంవత్సరాలనుండి మన అనుభవం ధరల పెరుగుతూ రావడాన్ని తెలియచేస్తోంది. నేడు 2 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో సుమారు 1200 కోట్ల రూపాయలు ద్రవ్యోల్బణం వుంటుందని అంచనా వేస్తున్నారు. అందువల్ల జీవితవ్యయం యింకా పెరగే సూచనలే ఉన్నాయి కాని తరిగేఅవకాశాలు లేవు. ఈపరిస్థితులలో కనీసవేతనాల నిర్ణయం ఎంతైనా అవసరం. అది కూడా లేకుండా యజమానుల దయా దాక్షిణ్యాలకు కార్మికులను విడిచిపెడితే కార్మిక లోకంలో తీవ్ర అసంతృప్తి చెలరేగుతుంది. వేతనాల నిర్ణయ సంఘానికి సమయం రాలేదనడం కూడా సరియైనదికాదు. పారిశ్రామిక కార్మికులకు జీతాల నిర్ణయం జరగాలనే దేశంలోని కేంద్రకార్మిక సంఘాలు, స్థానిక సంఘాలు ఎంతో కాలంగా తీవ్ర ఆందోళన చేస్తున్నాయి. అతి స్వల్ప జీతాలతో జీవితం గడవక, దేశంలో అనేక పరిశ్రమల్లో జీతాల పెంపుదలకు అనేక పోరాటాలు జరిగాయి. జరుగుతున్నాయి. జీవితవ్యయం యింత హెచ్చుగావున్న యీ రోజుల్లో కూడా నిపుణుడైన కార్మికునికి రోజుకు 0-9-0 కనీస కూలీ యిస్తున్న పరిశ్రమలు ఉన్నాయి. (పందలపాకి నూలుమిల్లు) మునిసిపల్ కార్మికుల వేతనం నెలకు రు 15/- ఇక చేనేత, బీడీ, వగైరా పరిశ్రమలు తీసుకుంటే మొత్తం కుటుంబంలోవున్న 3, 4 గురో పనిచేస్తే రోజుకు 1-0-0, 1-8-0 మధ్య గిట్టుబాటవుతోంది. యదార్థపరిస్థితు లిలావుండగా, ఇంకా వేతనాలసంఘ నియామకానికి సమయం ఆసన్నం కాలేదనడంహాస్యాస్పదం.

వేతనాలు నిర్ణయించేటప్పుడు చిన్న పరిశ్రమలు యివ్వగలవా లేవా అని ఆలోచించరాదనీ, క్రొత్తదృక్పథం అనుసరించాలనీ చెప్పడం సమంజసంగానే వుంది.

బోనస్ లాభాల పంపకాల విషయంలో పరిష్కారమార్గం వెతకాలన్నారు. అంతేగాని, విదేశీ, స్వదేశీ గుత్త పెట్టుబడిదార్లు సంపాదిస్తున్న కోట్లకొలది లాభాలను పరిమితంచేయాలనే అభిప్రాయాన్ని కూడా మీరు వెలిబుచ్చలేదు. సాలీనా విదేశాలకు పోయేసుమారు 150 కోట్లరూపాయలు సంగతి ప్రస్తావనేలేదు. విపరీతమైన లాభాలు సంపాదిస్తూ బోనస్ యివ్వాల్సి వచ్చేసరికి ఆఖర్చు యీ ఖర్చు పేరుచెప్పి దొంగలెఖలు వ్రాయించి సంవత్సరంపాడవునా రక్తమాంసాలు కరగించి లాభాలు ఉత్పత్తిచేసిన కార్మికులకు తొంటి చెయ్యి చూపిస్తున్న యజమానుల గురించి మాట్లాడలేదు. ఇవన్నీ యిలా విడిచిపెట్టి, కార్మికులను పరిశ్రమలలో భాగస్వాములు చేస్తామని ఉపన్యాసాలివ్వడం సాగిస్తున్నారు.

ప్రావిడెంటు ఫండు 6¼% నుండి 8 1/12% కు పెంచాలనడంహర్షించదగ్గ విషయం. అయితే ఈ ప్రావిడెంటు ఫండు పద్ధతి, పరిశ్రమ విచక్షణ, కార్మికుల సంఖ్యతో నిమిత్తంలేకుండా అందరికీ అమలు పరచాలనే నిర్ణయం లేనపుడు ఈ సెంపదుల కొద్దిమందికి మాత్రమే ప్రయోజనకారి అవుతుంది.

అయితే వేతనాలఉపసంఘం అసలు ప్రధాన సమస్యను విడిచిపెట్టింది. కనీస వేతనాల నిర్ణయం; కనీస, గరిష్ట వేతనాలకు మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడంద్వారా అసమానత్వాలను పోగొట్టడానికి ఆలోచిస్తున్నట్లుకూడా లేదు. మూడవఉపసంఘం, ఉన్న శాసనాలు గట్టిగా అమలుజరపాలంటోంది. బిల్డింగ్, రవాణా, పొలాలలోనివారికి రక్షణ కల్పించే శాసనాలు తేవాలంది. గని కార్మికుల సంక్షేమనిధులను ఐక్య నిర్వహణక్రిందకు తేవాలంది. గృహనిర్మాణానికిచ్చే సబ్సిడీలను, రుణాలను పెంచాలంది.

మొత్తంమీద, 2 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో కార్మికులకు సంబంధించిన అతి ప్రధాన సమస్యను గురించి ప్రస్తావనలేదు. నిరుద్యోగ సమస్యనేడు కార్మికులను, మధ్యతరగతిని తీవ్రంగా పీడిస్తోంది. దానికి పరిష్కారమార్గం ఆలోచించబడలేదు. కార్మికులకు కనీసవేతనం గ్యారంటీ చేయబడలేదు. ట్రేడ్ యూనియన్‌లలో ప్రజాస్వామికపద్ధతి నెలకొల్పడానికి యే రాష్ట్రాలు లేవు. ట్రేడ్ యూనియన్ హక్కులు రక్షించబడతాయనే గ్యారంటీలేదు. ఉద్యోగ భద్రత అంతకన్నాలేదు. పైగా నెహ్రూ అంతటి మహానాయకుడు, జోటీశ్వరుల, ప్రభుత్వ తాబేదారుల (జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ అధ్యక్షుడు ట్రిబ్యునల్స్‌లో కార్మికులకు వ్యతిరేకంగా యజమానుల తరఫున వాదిస్తున్నాడు. వసవదా తన అభిప్రాయాలను వ్యతిరేకించేవారిపై గూండా చర్యలుజరిపించిఖూనీచేయిస్తున్నాడు.) సంస్థఅయిన జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌ను బలపరుస్తూ ప్రకటనలు చేయడం, కార్మికులకుద్రోహం తలపెట్టడంతప్ప వేరుకాదు.

అందువల్ల 2 వ పంచవర్ష ప్రణాళిక జయప్రద మవాలంటే, యీ కార్మిక విచ్ఛిన్న ధోరణులను విడిచిపెట్టి హరి కనీస జీవనభృతి, ఉద్యోగ భద్రత, నిరుద్యోగనిర్మూలన, ట్రేడ్‌యూనియన్ ప్రజాస్వామిక హక్కుల రక్షణలకు హామీ యివ్వాలి. అప్పుడు కార్మికులు యీ ప్రణాళికాకాలంలో తమ పాత్రను సక్రమంగా నెరవేర్చగల్గుతారు. ప్రణాళికా సంఘం యీ సూచనలు దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు చేస్తుందని ఆశిస్తున్నాం.

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్ "దేవదాసు" (హిందీ) లో వైజయంతిమాల

విజయవాడ మునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించిన పనుల నిమిత్తం నిర్ణీత ఫారములలో ఉన్న సీల్డు టెండర్లు 29-2-56 సా॥ 4 గం॥ల లోగా ఈ క్రిందివారికి అందునట్లు కోరబడినవి. అదేరోజు మునిసిపల్ ఆఫీసులో సా॥ గం॥ 4-30 లకు క్రింది వారిచే టెండర్లు తెరువబడును. టెండరును ఆమోదించుటకుగాని లేదా ఏ ఒక్క టెండరునుగాని అన్ని టెండర్లనుగాని ఏ కారణం తెలియచేయకనే నిరాకరించుటకు మున్సిపల్ కౌన్సిల్ హక్కును కలిగియున్నది. టెండరు ఫారములు 28-2-56 సా॥ 4 గం॥ వరకు మునిసిపల్ ఆఫీసులో పొందవచ్చును టెండరు ఫారంఖరీదు చెల్లించిన రసీదునుగాని చలానానుగాని టెండరుఫారంతో జతపరచవలెను. కాంట్రాక్టు డాక్యుమెంట్లనుగాని, ప్లానుగాని మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసు పనిచేయుకాలములో ఏ రోజునైనా వచ్చి చూసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	ఎస్టిమేటు మొత్తము	మొదటి డిపాజిట్టు	రెండవ డిపాజిట్టు	ఫారంఖరీదు
1. వాటర్‌వర్క్సులో స్విచ్‌బోర్డురూమును కట్టుటకు	రు. 12000/-	రు. 300/-	రు. 300/-	రు. 5-1-6
2. గణపతిరావు పాత్రుడు బజారును మున్సిపల్ ఆఫీసురో